నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

సోమవారం 9 అక్టోబర్ 2023 | MONDAY , OCTOBER 9, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES



ముస్తాబాద్ : మద్దికుంటలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, నేతలు

## అభివృద్ధి ప్రదాతను ఆదరించండి

- పథకాల అమల్లో తెలంగాణ నంబర్‌వన్
- బీఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు న్యాయం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లో పర్యటన
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం
- కల్యాణలక్ష్మి, మైనార్టీ బంధు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

.. 2లో





### అమ్మకు శ్రమ తప్పింది

స్కూల్‌లో అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉన్నది. రోజూ పొద్దున లేచి రెడీ అయ్యి ఇంటి దగ్గర టిఫిన్ చేసి స్కూల్‌కు వచ్చేసరికి ఆలస్యమయ్యేది. పాఠశాలకు ఆలస్యమవుతుందని భయం ఉండేది. ఇప్పుడు ఆ భయం లేదు పొద్దున ఇంటి వద్ద రెడీ అయ్యి స్కూల్‌కు వచ్చి టిఫిన్ చేయచ్చు. మా అమ్మకు శ్రమ తప్పింది. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం కేసీఆర్ సార్‌కు ధన్యవాదాలు.

-పెర్క బాలాజీ, 5వ తరగతి, ప్రైమరీ స్కూల్ (పెద్దపల్లి కమాన్)

# అల్పాహారం పిల్లలకు ఆరోగ్యం

బెస్ట్ బెస్ట్.. బ్రేక్ ఫాస్ట్

- పౌష్టిక విలువలతో టిఫిన్ పెడుతుండడంపై విద్యార్థుల సంతోషం
- సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామంటున్న తల్లిదండ్రులు



కరీంనగర్ : టిఫిన్ చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

తెలంగాణ సర్కారు తెచ్చిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం నిరుపేద పిల్లల ఆరోగ్యానికి వరంలా మారుతున్నది. సర్కారు స్కూళ్లలో ప్రతిరోజూ తీరొక్క టిఫిన్ పెడుతుండడంతో విద్యార్థులు నిశ్చింతగా చదువుకుంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం విజయవంతంగా అమలవుతుండగా, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. మానవతా దృక్పథంతో ఈ విప్లవాత్మక పథకానికి అంకురార్పణ చేసిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని చెబుతున్నారు.

-పెద్దపల్లి కమాన్/ జ్యోతినగర్/ మంథనిరూరల్, అక్టోబర్ 8

..మధ్యపేజీలో



ధర్మపురి : బుగ్గారంలో కుమ్మరి సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

## పేదల సొంతింటి కల సాకారం చేశాం

- డబుల్ బెడ్రూం ఇండ్లతో ఆత్మగౌరవాన్ని నిలబెట్టాం
- అర్హులందరికీ గృహలక్ష్మి కింద సాయం చేస్తాం
- మంత్రి కొప్పుల ఈశ్వర్

.. 2లో

## ఆహ్లాదంగా జలవిహారం

- ఎల్లమ్మ-గుండమ్మ చెరువులో అందుబాటులోకి బోటింగ్
- ఆసక్తి చూపుతున్న స్థానికులు
- ఆటవిడుపుగా పెద్దపల్లి మినీ ట్యాంక్‌బండ్
- పర్యాటక శోభను సంతరించుకున్న జిల్లా కేంద్రం




స్పీడ్ బోట్‌లో ప్రయాణం చేస్తున్న పర్యాటకులు

..మధ్యపేజీలో

## ఆరు దశాబ్దాల కల సాకారం

- పెద్దంపేట, రాయదండి ఖురూజ్ కమ్మీ భూములకు మోక్షం
- ఎమ్మెల్యే చందర్ కృషితో స్వరాష్ట్రంలో తీరిన సమస్య
- యాజమాన్య హక్కు లేక నిజాం కాలం నుంచి గోసపడుతున్న ప్రజలు
- తాజాగా మంత్రి కేటీఆర్ చేతులమీదుగా హక్కు పత్రాలు
- ఆనందంలో రెండు గ్రామాల ప్రజలు

.. IVలో

